# వీధి కుక్కల దాడిలో 30 మేకలు మృతి



మొయినాబాద్, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి) : వీధి కుక్కల దాడిలో 30 మేకలు మృత్యువాత పడిన ఘటన మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అజీజ్ నగర్ నగర్ గ్రామంలో చోటుచేసుకుంది. అజీజ్ నగర్ గ్రామానికి చెందిన గొర్రెల కాపరి బొంతల రాజు యాదవ్ తన వద్ద 30 పైగా మేకలు, గొర్రెలు ఉన్నాయి. ఆదివారం బొంతల రాజు యాదవ్ రోజువారీగా తన మేకలను మేతకు తీసుకెళ్లి సాయంత్రం తన పొలం వద్ద వాటిని బంధించి ఇంటికి వెళ్ళాడు. వీధి కుక్కలు మేకలపై ఒక్కసారిగా దాడి చేశాయి. ఈ దాడిలో 30 పైగా మేకలు మృతి చెందాయి. సోమవారం ఉదయం తన పొలం వద్దకు

6లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం 14, అక్టోబర్ 2025
www.prajajyothinews.com



## రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా...

# బిఆర్ఎస్ దే విజయం

- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- నార్సింగి మున్సిపాలిటీలో ఎంఐఎం పార్టీ నుండి 100 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరిక
- బిఆర్ఎస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

రాజేంద్రనగర్, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి) రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్ పార్టీదే విజయం అని మాజీమంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఎంఐఎం పార్టీకి చెందిన 100 మంది నాయకులు, కార్యకర్తలు నార్సింగ్ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎంఐఎం పార్టీ నుండి పార్టీలోకి చేరిన వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలు ఇచ్చిన ఒక ఆమెను కూడా నెరవేర్చకుండా ప్రజలను నిత్యం మోసం చేస్తూనే ఉన్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారంలో ఉన్న సమయంలో పేద ప్రజల కొరకు అనేక సంక్షేమ పథకాలు తీసుకువ

వివరాలు 3లో..

# డీసీసి అధ్యక్షుని కోసం అభిప్రాయ సేకరణ

- పాల్గొన్న ఏఐసిసి జిల్లా ఇన్చార్జి ఎంపీసీ రాబర్ట్ బ్రూస్, టిపిసిసి అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్
- సమావేశంలో భగ్గుమన్న విభేదాలు

6లో..



## గాంధీ ఆసుపత్రి ప్రధాన గేటు ఇరుపక్కల

# భారీ వాహనాలు పార్కింగ్

- హాస్పిటల్ వచ్చే అంబులెన్స్ లకు తీవ్ర ఇబ్బందులు
- హాస్పిటల్ వచ్చే రోగులపై మద్యం మత్తులో యాచకులు వీరంగం




వివరాలు 2లో..

# రవీందర్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్ హరీష్ రావు

- రానున్న రోజుల్లో పోటీకి సిద్ధంగా ఉండు
- కష్టపడిన కార్యకర్తలకు పార్టీ అవకాశం ఇస్తుంది
- జన్మదినం సందర్భంగా కేటీఆర్, హరీష్ రావును కలిసిన రవీందర్ యాదవ్
- కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నేతలు
- వచ్చే ప్రతి ఎన్నికల్లో భారాసదే విజయం -రవీందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 13(ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి యువనేత, భారాస పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ కు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్, హరీష్ రావుల ఆశీస్సులను



రవీందర్ యాదవ్ తీసుకున్నారు. అనంతరం కేటీఆర్,హరీష్ రావు మాట్లాడుతూ.. పార్టీ కోసం నిరంతరం కష్టపడుతున్న రవీందర్ యాదవ్ కు రానున్న రోజుల్లో మంచి అవకాశం లభిస్తుందని స్పష్టం చేశారు. శేరిలింగంపల్లిలో రానున్న ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని సూచించినట్లుగా ఆయన వెల్లడించారు. కష్టపడిన కార్యకర్తలకు పార్టీ అవకాశం ఇస్తుందన్నారు. ఉద్యమకాలం నుంచి పార్టీ కోసం రవీందర్ యాదవ్ శ్రమిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్టీ నిర్ణయమే శిరోధార్యంగా పని చేసి విజయతీరాలకు చేర్చారని ప్రశంసించారు. శేరిలింగంపల్లిలో పార్టీ బలోపేతం దిశగా మరింత కృషి చేయాలన్నారు. జన్మదినం సందర్భంగా కేటీఆర్,హరీష్ రావును కలిసిన రవీందర్ యాదవ్ కు.. కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. భారాస పార్టీ ముఖ్య నేతలు సైతం విష్ చేశారు. రవీందర్ యాదవ్ శేరిలింగంపల్లిలో పార్టీ కార్యక్రమాల నిర్వహణపై కేటీఆర్,హరీష్ రావు సంతోషం వ్యక్తం చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశీస్సులు తీసుకున్న రవీందర్ యాదవ్ కు ఈ సందర్భంగా మంచి భవిష్యత్ ఉందని సూచించారు. అనంతరం రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. వచ్చే ప్రతి ఎన్నికల్లో భారాసదే విజయం అని ధీమా వ్యక్తం చేశారు. కేటీఆర్ సూచనలతో పార్టీ బలోపేతం దిశగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారందరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# గాంధీ ఆసుపత్రి ప్రధాన గేటు ఇరుపక్కల భారీ వాహనాలు పార్కింగ్

- హాస్పిటల్ వచ్చే అంబులెన్స్ లకు తీవ్ర ఇబ్బందులు
- హాస్పిటల్ వచ్చే రోగుల పై మద్యం మత్తులో యాచాకులు వీరంగం



**సికింద్రాబాద్, అక్టోబర్ 13( ప్రజా జ్యోతి) :** తెలంగాణరాష్ట్రంలోని అతి పెద్ద ప్రభుత్వ వైద్యసంస్థల్లో ఒకటైన గాంధీ ఆసుపత్రి పరిసరాలు ప్రస్తుతం ప్రధాన గేటు ఇరుపక్కల భరి వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల హాస్పిటల్ కి వచ్చే అంబులెన్స్ లు రోగులకు ఇబ్బంది ఏర్పడింది. ఆసుపత్రి ప్రధాన గేటు ఇరువైపులా ప్రైవేట్ అంబులెన్స్లు, భారీ వాహనాలు పెద్ద సంఖ్యలో నిలిపివేయడం వల్ల రాకపోకలు సక్రమంగా సాగడం లేదు. ప్రతి రోజు తెలంగాణ నలుమూలల నుంచి వేల సంఖ్యలో రోగులు గాంధీ ఆసుపత్రిని ఆశ్రయిస్తారు. అయితే అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్లు ఆసుపత్రి ప్రాంగణంలోకి వచ్చే సందర్భంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము అని రోగులు, వారి బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, ఈ భారీ వాహనాల చాటున కొందరు యాచకులు మద్యం సేవిస్తూ అక్కడే గడపడం అలవాటుగా మారింది. రాత్రి వేళల్లో మద్యం మత్తులో ఉన్న యాచాకులు రోగుల పై, అంబులెన్స్ పై దాడులకు పాల్పడుతున్నారని బాధితులు చెబుతున్నారు. అదే విధంగా కొంతమంది యువకులు అక్కడే గంజాయి సేవిస్తున్నారనే సమాచారం కూడా వెలువడింది. ఈ పరిస్థితుల వల్ల గాంధీ ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి కుటుంబ సభ్యులు భయాందోళనలకు గురవుతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు, పోలీస్ అధికారలు కలసి ఈ సమస్య పై దృష్టిపెట్టి పరిష్కారం చూపించాలని గాంధీ ఆస్పత్రి కి వచ్చే రోగుల బంధువులు, వాహనదారులు తెలుపారు. గాంధీ ఆసుపత్రి ఇరుపక్కల పార్కింగ్ నిషేధం అమలు చెసి, మద్యం మత్తులో ఉన్న యాచకులను అక్కడి నుండి త ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్రమబద్ధమైన రాకపోకలు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




# మధుర జ్ఞాపకాలతో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## 29 ఏళ్ల తర్వాత ఒకే చోట కలిసిన పూర్వ విద్యార్థులు

**రాజేంద్రనగర్, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)** కొడంగల్ పట్టణంలోని శ్రీ బాలాజీ కేజీ ఉన్నత పాఠశాల పదో తరగతి తొలి బ్యాచ్ విద్యార్థుల మూడు దశాబ్దాల తరువాత పూర్వ విద్యార్థుల సమ్మేళనం వైభవంగా జరిగింది. తమకు విద్యాబుద్ధులు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించారు. సుమారు ఐదు గంటల పాటు చిన్ననాటి మధుర జ్ఞాపకాల జడివానలో తడి సి ముద్దయ్యారు. అరేయ్, ఒరేయ్ అంటూ మూడు దశాబ్దాల క్రితం నాటి విద్యార్థులుగా మారి ఆడుతూ,పాడుతూ, నవ్వుతూ ఆనందపరవశులయ్యారు. ఈ విదార్థులఓలో చాలామంది సాఫ్ట్వేర్ ఇంజనీర్లు, జర్నలిస్టులు, ఉపాధ్యాయులు, బిజినెస్ మెన్లు, అన్నదాతలుగా జీవితాలలో స్థిరపడ్డారు. ఈ కార్యక్రమం లో మాజీ ప్రధానో పాధ్యాయురాలు అనుసూయ, ఉపాధ్యాయులు పద్మ, శరత్కళ, నారాయణలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



# తార్నాక ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణానికి చర్యలు కోరుతూ డిప్యూటీ మేయర్ కు విజ్ఞప్తి



**సికింద్రాబాద్ , అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి ):** బాలల హక్కుల పరిరక్షణ వేదిక, తల్లుల సంఘం, పాఠశాల యాజమాన్య కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి కి మథర్ డైరీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హనుమాన్ నగర్, తార్నాక శాశ్వత భవన నిర్మాణం కోసం మేమొరండం అందజేశారు. విజయ డైరీ యాజమాన్యం పాఠశాల భవనం ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేయడంతో, విద్యార్థుల విద్యా హక్కులు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాల శిథిలావస్థలో ఉన్నప్పటికీ ఇది గత 50 ఏళ్లుగా ఎర్రగుంట, నాచారం, తార్నాక పరిసర ప్రాంతాల వలస కార్మికుల పిల్లలకు విద్యాసౌకర్యం అందిస్తున్నదని పేర్కొన్నారు. పాఠశాల భవనాన్ని కొనసాగించేందుకు లేదా తాత్కాలికంగా హనుమాన్ ఆలయం ప్రాంగణంలో తరగతులు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని, శాశ్వత భవనం నిర్మాణానికి సహకరించాలని డిప్యూటీ మేయర్ను కోరారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల వేదిక జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మి నారాయణ, కో%-%కన్వీనర్ రమాదేవి, తల్లుల సంఘం ప్రతినిధులు శోభ, ప్రవిన్, పాఠశాల యాజమాన్య సభ్యులు శ్రీలత, మమత, లక్ష్మి, ఎం.వి. ఫౌండేషన్ ఆర్గనైజర్లు సువర్ణ, లావన్య, లత తదితరులు పాల్గొన్నారు.

# హఠాతూగా గుండె ఆగిన పరిస్థితులలో సిపిఆర్ ద్వారా ప్రాణాలను కాపాడగలం

**రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితాదేవి డిఎంహెచ్వో కార్యాలయంలో ఆరోగ్య కార్యకర్తలకు, ఆశవర్కర్లకు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం పాల్గొని అవగాహన కల్పించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితాదేవి**



**రాజేంద్రనగర్, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)** హఠాతూగా గుండె ఆగిన పరిస్థితులలో సిపిఆర్ ద్వారా ప్రాణాలను కాపాడగలం అని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితా దేవి అన్నారు. సిపిఆర్ ద్వారా ప్రాణాలను కాపాడడం సిపిఆర్ అవగాహన వారంలో భాగంగా రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ శివరాం పల్లి లోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో సోమవారం కార్యాలయ సిబ్బందికి ,ఆరోగ్య కార్యకర్తలకు ,ఆశా కార్యకర్తలకు ,కార్డియో పల్మనరీ రిసుసిట్వేషన్ (సిపిఆర్ )ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ లలితా దేవి హాజరై సిపిఆర్ యొక్క ప్రాధాన్యత వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ లలిత దేవి మాట్లాడుతూ 'హఠాతూగా గుండె ఆగిన పరిస్థితులలో సిపిఆర్ ఉపయోగించడం వల్ల ప్రాణాలను రక్షించగలం ప్రతి ఒక్కరూ ఈ ప్రాథమిక జీవిత రక్షణ విద్యను నేర్చుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అందుకోసం కార్యాలయ సిబ్బందికి ఆరోగ్య కార్యకర్తలకు ఆశా కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని కార్యాలయాల్లో మరియు ప్రజలకు అవగాహన కల్పించి సిపిఆర్ సహాయం అందించే విధంగా వ్యక్తులను సంఖ్యను పెంచుతామని తెలిపారు. జిల్లాలోని ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీల ద్వారా సిపిఆర్ పై విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తామని తెలిపారు. పబ్లిక్ ప్లేసులలో కూడా నిర్వహించి ప్రజలకు కూడా అవగాహన కల్పిస్తారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా జిల్లాలో ఉన్న అన్ని కార్యాలయాల్లో సిపిఆర్ పై అవగాహన కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ రాకేష్, డాక్టర్ రాధిక, డాక్టర్ పూనమ్, డాక్టర్ వినోద్, డాక్టర్ శిభ హయాత్, డాక్టర్ అంబిక, డెమో శ్రీనివాసులు ,మరియు కార్యాలయ సిబ్బంది ,ఆరోగ్య కార్యకర్తలు ,ఆశా కార్యకర్తలు ,వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇజ్జత్ నగర్ బస్తిని ట్రాఫిక్ వలయం నుండి కాపాడండి: సిపిఐ రామకృష్ణ




**శేరిలింగంపల్లి,అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి):** ఇజ్జత్ నగర్ బస్తీ. ఉదయం 8 గంటల నుండి. మధ్యాహ్నం రెండు వరకు భయంకరమైన ట్రాఫిక్ వలయంలో చిక్కుకుంటుంది. ఈ విషయంపై సంబంధిత ట్రాఫిక్ పోలీసులకు ఎన్నోసార్లు వినతి పత్రాలు ఇచ్చిన ఫలితం శూన్యం. సోమవారం ఇజ్జత్ నగర్ బస్తికి సంబంధించిన ముఖ్యమైన టువంటి కార్యకర్తలు ధర్నా కార్యక్రమం చేపడతామని ముందుకు రావడంతో. ట్రాఫిక్ ఎస్ఐ టీవీ రావు డీసీ శ్రీదేవి మేడం బస్తీ నాయకులతో కలిసి. సమస్యను పరిశీలించి. త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇజ్జత్ నగర్ బస్తీ సమస్యను పరిష్కరించకపోతే రాబోయే కాలంలో. హెూండా సర్కిల్లో ట్రాఫిక్ రాకుండా ధర్నా కార్యక్రమం చేపడతామని సిపిఐ రామకృష్ణ ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవేందర్ యా దవ్ అంజి శివ. ప్రేమ్ ఎం వెంకటేష్ ఎస్ కొండలయ్య,శ్రీనివాస్ రెడ్డి రాజేశ్వర్ రెడ్డి,శశి ఆనందు,శంకర్,తెలంగాణ మహేష్, రంగస్వామి,ఎస్ నరసమ్మ.ఎస్ నారాయణ. తదితరులు పాల్గొన్నారు.

## డివీస్ ఫౌండేషన్ ఫర్ గిఫ్టెడ్ చిల్డ్రెన్: కొత్త కార్యాలయ ప్రారంభం

### -వర్ణం' చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ పునఃప్రారంభం



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** డివీస్ ఫౌండేషన్ ఫర్ గిఫ్టెడ్ చిల్డ్రెన్ తన అభివృద్ధి ప్రయాణంలో మరో ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది. సోమవారం కొత్త కార్యాలయాన్ని ప్రారంభించడం, సరికొత్త లోగోను ఆవిష్కరించడం మరియు వర్ణం చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ ను పునఃప్రారంభించడం ద్వారా సంస్థ తన సమగ్రత, సంరక్షణ మరియు శిశు అభివృద్ధిలో ఉన్నత ప్రమాణాల పట్ల ఉన్న అంకితభావాన్ని మరింత బలపరిచింది.డా. మురళి డివీ, ఛైర్మన్, డివీస్ లాబొరేటరీస్ లిమిటెడ్, కొత్త కార్యాలయాన్ని ప్రారంభించి గత దశాబ్ద కాలంలో ఫౌండేషన్ చేసిన సేవలను ప్రశంసించారు.డీఎఫ్ జి సి మన విలువల ప్రతిబింబం శాస్త్రం ఆధారంగా నడిచే దయ,నిష్ఠతో కూడిన సేవ.మనం చూస్తున్న పురోగతి దీర్ఘకాలిక అంకితభావం,సమిష్టి సంకల్ప ఫలితమే. ప్రతి పిల్లవాడి సామర్థ్యాన్ని గుర్తించి వారికి అవకాశాలను సృష్టించే ఉద్యమంగా ఈ ప్రయత్నం రూపాంతరం చెందడం హర్షదాయకం.కొత్త డీఎఫ్ జి సి లోగోను నిలిమా డివీ, మేనేజింగ్ ట్రస్టీ,డి ఎఫ్ జి సి సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ లోగో సానుభూతి, విశిష్టత నిరంతరతను ప్రతిబింబించే పునరుద్ధరిత దృష్టిని సూచిస్తుంది. వర్ణం ఆ ఆత్మను అందంగా ప్రతిబింబిస్తుంది, అని నిలిమా డివీ తెలిపారు.ఇది సంరక్షణ యొక్క వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తూ,ప్రతి పిల్లవాడి ప్రత్యేకతను గుర్తించి,ఆదరించి, జరుపుకునే వేదికగా విస్తరిస్తోంది.స్వర్ణలతా డివీ వర్ణం చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ పునఃప్రారంభాన్ని నిర్వహించారు.ఆమె పాల్గొనడం కుటుంబం యొక్క సమగ్ర శిశు అభివృద్ధి పట్ల ఉన్న లోతైన అంకితభావాన్ని ప్రతిబింబించింది.డా. ప్రమోద్ గడ్డం, ప్రెసిడెంట్, డి ఎఫ్ జి సి,ఈ మార్పు ప్రాముఖ్యతను వివరించారు.ఇది కొత్త స్థలం లేదా కొత్త పేరుతో మాత్రమే సంబంధం లేనిది ఇది ప్రారంభ జోక్యం, అవగాహన, శిక్షణ,పరిశోధన అన్నీ స్పష్టతతో,దయతో కలిసే ఒక సమగ్ర వ్యవస్థను నిర్మించడం గురించిది. ఈ కార్యక్రమానికి పలు విద్యా, వైద్య, అభివృద్ధి రంగాల ప్రముఖ సంస్థల ప్రతినిధులు, భాగస్వామ్య సంస్థలు స్నేహితులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.



# అపోలో హాస్పిటల్స్ అంతర్జాతీయ ఆరోగ్య సంభాషణ 2026 -గ్లోబల్ వాయిసెస్ వన్ విజన్

### - 2026 జనవరి 30%-%31 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు

The International Health Dialogue

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** రోగుల భద్రత, ఆరోగ్య సంరక్షణలో కొత్త ఆవిష్కరణలు, వ్యవస్థల అభివృద్ధిని ప్రోత్సహించే ప్రపంచంలోని ప్రముఖమైన వేదికల్లో ఒకటైన అంతర్జాతీయ ఆరోగ్య సంభాషణ 2026 ఎడిషన్‌ను అపోలో హాస్పిటల్స్ నిర్వహించనుంది. ఈ సదస్సు 2026 జనవరి 30 మరియు 31 తేదీలలో హైదరాబాద్‌లో జరగనుంది. ఐహెచ్‌డీ 2026 థీమ్ 'గ్లోబల్ వాయిసెస్ వన్ విజన్' ఈ థీమ్ ఒక ఉమ్మడి లక్ష్యం పట్ల ఉన్న నిబద్ధతను తెలియజేస్తుంది. ఆ లక్ష్యం ఏంటంటే.. పటిష్టంగా, రోగి-కేంద్రీకృతంగా, సాంకేతికతతో కూడిన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలను నిర్మించడం. ఈ లక్ష్యాన్ని సాధించడానికి, ప్రపంచం నలుమూలల నుండి వచ్చే ఆలోచనలు, ఆవిష్కరణలు, నాయకత్వాన్ని ఒకే వేదికపైకి తీసుకురావాలని ఈ సదస్సు భావిస్తోంది. ఈ కార్యక్రమం ప్రధానంగా మూడు కీలక అంశాలపై దృష్టి సారిస్తుంది. అవి నాయకత్వంతో నడిచే భద్రతా నమూనాలుబీ మానవ-కేంద్రీకృత రూపకల్పన, డిజిటల్ పరివర్తన,అలాగే ఆసుపత్రి కార్యకలాపాలు, రోగి అనుభవం,చికిత్స ఫలితాలు వంటి అన్ని రంగాలలో అత్యుత్తమ ప్రమాణాలు సాధించే అంశాలపై సదస్సు దృష్టి పెడుతోంది. అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డా. సంగీత రెడ్డి మాట్లాడుతూ,ఎన్నో ఏళ్లుగా అంతర్జాతీయ ఆరోగ్య సంభాషణ ఒక శక్తివంతమైన ప్రపంచ వేదికగా మారింది. ఇక్కడ వైద్యులు (క్లినిషియన్లు), కొత్త ఆవిష్కరణలు చేసేవారు (ఇన్నోవేటర్లు), విధానాలు రూపొందించేవారు, ఆరోగ్య సంరక్షణపై అవగాహన పెంచేవారు అంతా ఒకచోట చేరి, ఆరోగ్య సంరక్షణ భవిష్యత్తును రూపొందిస్తున్నారు. హైదరాబాద్‌లో జరిగే ఈ సమావేశం కూడా అదే లక్ష్యంతో ముందుకు సాగుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా, డిజిటల్ వ్యవస్థల శక్తిని, సానుభూతి, సహకారం వంటి శాశ్వత విలువలతో జోడిస్తుంది. ముఖ్యంగా, ఆరోగ్య సంరక్షణను మరింతగా ఊహించగలిగేదిగా, నిలకడగా, అందరికీ అందుబాటులో ఉండేలా చేయాలనే ప్రపంచ నిబద్ధతను ఐహెచ్‌డీ ప్రతిబింబిస్తుంది. ఇక్కడ ప్రతి ఆవిష్కరణ సేవ చేయాలి,ప్రతి భాగస్వామ్యం ఆరోగ్యకరమైన ప్రపంచం వైపు నడిపించాలి అని పేర్కొన్నారు. ఈ కీలక ఉమ్మడి లక్ష్యంతో శక్తివంతమైన ఆరోగ్య సంరక్షణ భవిష్యత్తును కొత్తగా ఊహించడానికి తమ విస్తృత ప్రపంచ అనుభవాలను ప్రపంచం ముందు ఉంచుతారు. ఈ సమావేశంలో సేఫ్-ఏ-థాన్ అనే ఒక పోటీని నిర్వహిస్తారు. ఇది ఒక సహకార సవాలు. దీని లక్ష్యం ఏంటంటే.. మన జీవితంలో ఎదురయ్యే రోగి భద్రత సమస్యలను పరిష్కరించడానికి తెలివైన, సులభంగా అమలు చేయదగిన, తక్కువ ఖర్చుతో కూడిన పరిష్కారాలను కనుగొనడం. అంతేకాకుండా, ఈ సదస్సులో భారతదేశపు మొట్టమొదటి డిజిటల్ హెల్త్ స్టార్టప్ కమ్యూనిటీ అయిన టెక్నాలజీ %ఱ% హెల్త్‌కేర్ నెట్‌వర్క్ ఎక్స్ఛేంజ్ కూడా ప్రారంభిస్తారు. ఇందులో పిచ్ డేలు, నిధుల అవకాశాలు, పెట్టుబడిదారులతో సంభాషణలు వంటి కార్యక్రమాలు ఉంటాయి.

# బీసీలకు అన్యాయం- తప్పదిక పోరాటం

### -14న రాష్ట్ర బంద్ కు ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపు
### - బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని బీసీ సంఘం అధినేత ఆర్ కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేస్తూ ఈనెల 14న రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ…చూస్తూనే ఉన్నాం ఏళ్ల తరబడి బీసీలకు రాజకీయ అన్యాయం జరుగుతూనే ఉంది. ఇక బీసీలం ఒకరికొకరం చేతులు కలుపుకొని బీసీల రాజ్యాధికారం కోసం పోరాటం చేయడం తప్పదని అన్నారు. అన్యాయం జరుగుతుందని తెలిసి కూడా ఎదిరించకపోవడం బానిసత్వం అవుతుందని అన్నారు. ఇప్పుడు నువ్వు తల ఎత్తి ప్రశ్నించకపోతే జీవితం మొత్తం తరతరాలుగా తలవంచకు బతకాల్సిందే. నువ్వు బీసీ వా రా… బయటికి మనకు కావాల్సింది సాధించుకుందాం. బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలి. తద్వారా బీసీలకు రాజకీయ అధికారం రావాలి. నువ్వు కదలక పోతే నిన్ను కదలకుండా చేస్తారు. ఈనెల 14న నిర్వహిస్తున్న రాష్ట్ర బందును మనమందరం కలిసి విజయవంతం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ ఐకమత్యాన్ని చాటుదాం. మనమందరం ఐక్యంగా కలిసి పోరాడితేనే మన రిజర్వేషన్లు మనకు అమలవుతాయి. కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు డాక్టర్ అరుణ్ కుమార్, సీనియర్ బిసి నాయకులు రామస్వామి,కంటెస్టడ్ ఎమ్మెల్యే ఒంగోలు శ్రీనివాస్ యాదవ్, మరియు బీసీ సంఘాల నాయకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్ పార్టీదే విజయం

### -మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
### - నార్సింగి మున్సిపాలిటీలో ఎంఐఎం పార్టీ నుండి 100 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరిక
### - బిఆర్ఎస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**రాజేంద్రనగర్, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్ పార్టీదే విజయం అని మాజీమంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఎంఐఎం పార్టీకి చెందిన 100 మంది నాయకులు, కార్యకర్తలు నార్సింగ్ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎంఐఎం పార్టీ నుండి పార్టీలోకి చేరిన వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలు ఇచ్చిన ఒక ఆమెను కూడా నెరవేర్చకుండా ప్రజలను నిత్యం మోసం చేస్తూనే ఉన్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారంలో ఉన్న సమయంలో పేద ప్రజల కొరకు అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చారన్నారు. ముస్లిం ఆడబిడ్డల కొరకు షాదీ ముబారక్ పథకం తీసుకువచ్చి పెళ్లిలకు 1 లక్ష 16 వేల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు పోరాడాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ విభాగం అధ్యక్షుడు షేక్ ముక్తార్ పాషా, ముత్యాలు, గణేష్ రెడ్డి, గణేష్ ముదిరాజ్, శ్రీకాంత్ రెడ్డి, గబ్బర్ సింగ్, సంతోష్, చిరంజీవి, మల్లేష్, మహిపాల్, పార్టీలో చేరిన ఎంఐఎం నాయకులు మహమ్మద్ అజిక్, కాజా పాషా, అనీషా బేగం, సాహెబ్, అమీర్ ఖాన్, అహ్మద్, పర్వేద బేగం, సల్మా బేగం, షమీం బేగం, షాహి తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలి

**- చేవెళ్ల ఎస్సై వనం శిరీష**

**- షాబాద్ చౌరస్తాలో వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ శిరీష**



**చేవెళ్ల అక్టోబర్ 13(ప్రజా జ్యోతి):** వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని చేవెళ్ల ఎస్సై వనం శిరీష సూచించారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో షాబాద్ చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శిరీష మాట్లాడుతూ... వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని సూచించారు. బైక్ నడుపుతున్న వ్యక్తి వెనకాల కూర్చున వ్యక్తి ఇద్దరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్, లైసెన్స్ లేకుండా పట్టుబడిన వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. కారు నడుపుతున్న ప్రతి ఒక్కరు సిట్ బెల్ట్ పెట్టుకోవాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్షకు విధిస్తామన్నారు. అలాగే చేవెళ్ల బస్టాండ్ నుండి షాద్నగర్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో విద్యార్థులు ఫుట్ బోర్డు ప్రయాణం చేస్తున్న విషయాన్ని గమనించి బస్సును వాపి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ఫుట్ బోర్డు ప్రయాణం ప్రమాదకరమని తెలిపారు. బస్సు డ్రైవర్ తో మాట్లాడి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



# మొక్కల పెంపకాన్ని పర్యవేక్షించాలి, సంరక్షించాలి

**అడిషనల్ డిఆర్డిఓ సుభాషిని**
**ఉపాధి హామీ పనుల్లో మొక్కల పెంపక పరిశీలన**



**యాచారం, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** మొక్కల పెంపకం పట్ల నిర్లక్ష్యం వహించవద్దని అడిషనల్ డిఆర్డిఓ సుభాషిని అన్నారు. గున్గల్, యాచారం గ్రామపంచాయతీలలోని 10 శాతం లే అవుట్ భూముల్లో ఉపాధి హామీ పనుల్లో కొనసాగుతున్న ఉద్యాన మొక్కల పెంపకాన్ని అడిషనల్ డిఆర్డిఓ సుభాషిని.. ఎంపీడీవో రాధా రాణి, ఉపాధి హామీ సిబ్బందితో కలిసి సోమవారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. గున్గల్ లో 1300 మొక్కలు, యాచారంలో 1600 ఉద్యాన మొక్కలు పెరుగుతున్నాయని వీటిలో సీతాఫలం, జామ, ఉసిరి, దానిమ్మ, ఇతర పలు మొక్కల పెంపకం విరివిగా కొనసాగుతున్నాయని అన్నారు. మొక్కల్ని క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూనే సంరక్షించాలని ఆదేశించారు. మొక్కల పెరుగుదలకు అవసరమైన పోషకాలను అందించే ఎరువు లేదా పేడ వినియోగించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాధా రాణి, ఏపీవో లింగయ్య, ఉపాధి హామీ ఇంజనీరు శివశంకర్ రెడ్డి, టీఏ కృష్ణమాచారి, ఇతర ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



# అన్నీ అక్రమాలే...అవకతవకలే, సంఘం చెల్లదు



**- అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవు**

**- ప్రతి పైసా లెక్క చెప్పాల్సిందే**

**- చిత్తారమ్మ విచారణలో జికోఅ వెంకట్ రెడ్డి వెల్లడి**

**బాలానగర్, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి) :**
చిత్తారమ్మ డబుల్ బెడ్ రూమ్ సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సంఘం చెల్లదని, ఇందులో జరిగినవి బయటపెడతానని, అవకతవకలన్నీ ప్రతీ పైసాకు లెక్క చెప్పాల్సిన అవసరం ఉందని, అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టరీత్య చర్యలకు పోలీసుకు సిఫారసు చేస్తామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కో ఆపరేటివ్ సొసైటీ జిల్లా అధికారి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఆయన అధికారుల బృందంతో బాలానగర్ డివిజన్ లోని చిత్తారమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయానికి వెళ్లి డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో సమావేశం అ-య్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రతీ లబ్ధిదారుడిని అందరు సమక్షంలోనే విధిగా అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 108 మందికి చిత్తారమ్మ బస్తీలో అప్పటి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వడం జరిగిందని, లబ్ధిదారులంతా మహిళలే అన్నారు. కానీ ఇక్కడ ఏర్పడిన సంఘంలో లబ్ధిదారుల భర్తలు సభ్యులుగా ఉండటం ఎంతో ఆశ్చర్యానికి గురయ్యానని, ఇది సరికాదని స్పష్టం చేశారు. ఇక్కడి విషయాలను అన్నింటిని స్పష్టంగా పరిశీలించడం జరిగిందని, ఇది అంతా తూచ్ అని, చట్ట విరుద్ధమని అన్నారు. దీపావళి పండగ తర్వాత కొత్తగా కో ఆపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చిత్తారమ్మ డబుల్ బెడ్ రూం ఇళ్లలో అనేక సమస్యలు ఉన్నాయని ఎవరూ పట్టించుకోవడం లేదని చెప్పారు. తాజ్ బేకరి ఏర్పాటు చట్ట విరుద్ధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సభ్యులు ఎవరికీ తెలియకుండా దొంగ చాటుగా తీర్మానం చేసి ఏర్పాటు చేశారని తీవ్రంగా విమర్శించారు. తాజ్ బేకరిని అమ్ముకున్నారని ఆరోపించారు. హైడ్రా అధికారులకు చెప్పి తాజ్ బేకరిని తొలగించాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో షట్టర్ల కేటాయింపు, లిఫ్ట్ మెయింటైనెన్స్ పట్ల జరిగిన ఒప్పందాలను బయట పెట్టాలని కోరారు. 2020 నుండి ఇప్పటి వరకు ఎన్నికలు జరగలేదని చెప్పారు. అక్రమంగా ఏర్పాటు చేసిన సంఘంలో అన్నీ అవకతవకలు జరుగుతున్నాయని చెప్పారు. సెల్లార్ లో విపరీతమైన దోమలు, పంది కొక్కలు తాండవం చేస్తూ వాహనాల వైర్లను కొరికి వేస్తున్నాయని చెప్పారు. తాజ్ బేకరికి ఇచిన బాత్ రూమ్లను అపరిశుభ్రంగా ఉంచడం స్థానికంగా రోగాలకు దారి తీస్తున్నాయని చెప్పారు.

# గ్యార్వి షరీఫ్ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న

**- శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల వెజిటేబుల్ మార్కెట్ లో గ్యార్వి షరీఫ్ సందర్భంగా మార్కెట్ కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కమిటీ వారు ముఖ్య అతిథులను శాలువాతో సత్కరించారు. ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తున్నామని త్వరలో శంకుస్థాపన కార్యక్రమాన్ని అందరి సమక్షంలో జరుపుకునే విధంగా కార్యాచరణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, యూసుఫ్, అక్బర్, వైస్ ప్రెసిడెంట్ ఖాజా పాషా, అజామ్, అజీమ్, సల్మాన్, మోయస్, శ్రీనివాస్, రాజు, లాల, చిన్న, రవి, ప్రభాకర్ రెడ్డి, షరీఫ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఐకమత్యం స్నేహభావం పెంపొందించేవి క్రీడలు

**- బిఎన్ఆర్ ప్రాంగణంలో క్రీడాకారుల, వీక్షకుల కోలాహలం**

**- అట్టహాసంగా ముగిసిన దసరా మెగా క్రికెట్ టోర్నమెంట్**




**యాచారం, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** క్రీడాకారుల కోలాహలం నడుమ, వీక్షకుల సందడి నడుమ నంది వనపర్తిలోని బిఎన్ఆర్ క్రీడా ప్రాంగణంలో సోమవారం క్రికెట్ టోర్నమెంట్ అట్టహాసంగా ముగిసింది. దసరా సందర్భంగా బిఎన్ఆర్ ప్రాంగణంలో ప్రారంభమైన మెగా క్రికెట్ టోర్నమెంట్.. ఉత్సాహభరితంగా రసవత్తరంగా కొనసాగగా విజేతలైన వారికి నిర్వాహకులు బహుమతుల్ని అందజేశారు. మొదటి బహుమతి సూపర్ కింగ్స్ జట్టు సాధించగా ద్వితీయ బహుమతి రాయల్ జట్టు, తృతీయ బహుమతి మాస్టర్ బ్లాస్టర్ జట్లు బహుమతులు సాధించాయి. అనంతరం నిర్వాహకులు మాట్లాడారు. యువతలో ఐకమత్యం, స్నేహభావం మరింత పెంపొందించేలా ఏటా క్రమం తప్పకుండా టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించేలా క్రీడలు దోహదపడతాయన్నారు. నిరంతర పట్టుదల, సాధన క్రీడాకారుల్ని విజయతీరాలకు చేరుస్తాయన్నారు. నూకం కృష్ణ, పగిళ్ళ వెంకటేష్, బండి సర్దార్ పటేల్ లు గవర్నమెంట్ కు స్పాన్సర్లుగా వ్యవహరించారు. టోర్నమెంట్ ముగింపు వేడుకల్లో నిర్వాహకులతో పాటు పలువురు క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాపోలు లింగస్వామి నియామకం



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)** ఆర్టీఐ (సమాచార హక్కు) చట్టంపై అవగాహన పెంచేందుకు పని చేస్తున్న 'ఆర్టీఐ రక్షక్' సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాపోలు లింగస్వామిని నియమించినట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్టీఐ సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగస్వామి చట్టంపై మంచి అవగాహన కలిగిన వ్యక్తి. రాష్ట్రవ్యాప్తంగా కమిటీల ఏర్పాటు, సభ్యుల సమన్వయ బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తారని విశ్వాసం ఉందని తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాపోలు లింగస్వామి విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ 2005లో అమలులోకి వచ్చిన ఆర్టీఐ చట్టం, పారదర్శక పాలనకు పునాది. అయితే చాలచోట్ల అధికారులు ఈ చట్టాన్ని పక్కాగా అమలు చేయడం లో నిర్లక్ష్యం చేస్తున్నారు. సమాచారాన్ని ఇవ్వడంలో ఆలస్యం, తప్పుడు కారణాలతో తిరస్కరణలు వస్తున్నాయి. ఇది ప్రజలలో నిస్పృహ కలిగిస్తోందన్నారు. ప్రజలందరికీ ఆర్.టి.ఐ చట్టంపై సరైన అవగాహన కలిగేలా సంస్థ తరపున కార్యకర్తలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేపడతాం. ప్రజలు తమ హక్కులపై ప్రశ్నించాలి. అధికార వ్యవస్థపై భయపడకుండా సమాచారం అడిగే స్థితికి రావాలని కోరారు. అలాగే నా నియామకానికి సహకరించిన ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్టీఐ సతీష్,ఆర్టీఐ రక్షక్ సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## మెట్టుగూడ సి ఎస్ ఐ మార్క్ చర్చి వివాదం గ్రీన్ ప్యానెల్ అభ్యంతరం



**సికింద్రాబాద్, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి):** సి.ఎస్.ఐ మార్క్ చర్చి, మెట్టుగూడలో రెండు నెలల క్రితం జరిగిన చర్చి ఎన్నికల్లో గ్రీన్ ప్యానెల్ 8 మంది విజయం సాధించగా, బ్లూ ప్యానెల్ నుండి 3 మంది గెలుపొందారు. అయితే తాజాగా చర్చి పాస్టర్ జాన్ జోన్ తీసుకున్న ఏకపక్ష నిర్ణయం చర్చలకు దారి తీసింది. బిశప్ నామినేషన్ ప్రక్రియలో బ్లూ ప్యానెల్‌కు చెందిన 6 మంది వ్యక్తులను ఎన్నుకోవడం పట్ల గ్రీన్ ప్యానెల్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ప్రజాభిప్రాయాన్ని వ్యతిరేకంగా తీసుకున్న ఈ నిర్ణయం చర్చి వ్యవహారాల్లో అసమతుల్యతకు కారణమవుతోందని వారు ఆరోపించారు. గ్రీన్ ప్యానెల్ సభ్యులు తమ విజయం న్యాయంగా వచ్చినదని, దాన్ని దెబ్బతీయడానికి బ్లూ ప్యానెల్ కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఈ నిర్ణయానికి ప్రధానంగా ఒక్క వ్యక్తి అని పేర్కొన్నారు. ఈ నిర్ణయం వలనబిశప్ తండ్రి కూడా తప్పుదోవ పట్టించబడుతున్నారని గ్రీన్ ప్యానెల్ ఆరోపిస్తూ, ఈ తప్పును సరిదిద్దాలని, చర్చి లోకతంత్ర పద్ధతులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు సైకిల్‌ల పంపిణీ

**- విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసి దాతృత్వం చాటిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల**



**చేవెళ్ల అక్టోబర్ 13(ప్రజా జ్యోతి):** తమ గ్రామంలో చదువుకొరకు వస్తున్న రామన్నగూడ గ్రామానికి చెందిన 6గురు విద్యార్థులకు రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి సో మవారం ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేవుని ఎర్రవల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే వేరే గ్రామాల నుండి వచ్చే పిల్లలందరికీ ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు బాగా చది వి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. పాఠశాల విద్యార్థులందరికీ స్కూల్ యూనిఫాం ఉచితంగా అందజేస్తామని స్కూల్ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డెవలప్మెంట్ కమిటీ ఉపాధ్యక్షుడు కరికే శ్రీనివాస్, రాజిరెడ్డి, చీర శ్రీనివాస్, మల్లారెడ్డి రవీందర్ రాంరెడ్డి కరికే సత్యనారాయణ శివయ్య జంగయ్య గౌడ్ గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## పాలమాకుల అభివృద్ధికి పనులకు నిధులు మంజూరు చేయాలి

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**-ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసిన పాలమాకుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**





**రాజేంద్రనగర్, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)** పాలమాకుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలోని కళాబాయి బస్తీ కాలనీవాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో సోమవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసి గ్రామంలో అండ్ డ్రైనేజీ, సిసి రోడ్లకు నిధులు మంజూరు చేయాలని కోరారు. గ్రామంలో కొన్ని కాలనీలో ఇప్పటివరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేకపోవడం వల్ల కాలనీలోని మురుగు నీరు అంత రోడ్లపైనే ప్రవహించడం, సీసీ రోడ్లు లేకపోవడం వలన ప్రజలు తీవ్రంగా సమస్యలు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వెంటనే స్పందించి పాలమాకులలో అభివృద్ధి పనుల కొరకు అధికారులతో చర్చించి అణాళికలు సిద్ధం చేసి వెంటనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీరటి రాజు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కోటేశ్వర్ గౌడ్, నాయకులు గుడాల కృష్ణ గౌడ్, రవి నాయక్, నీళ్ల శ్రీధర్ గౌడ్, మనోజ్ కుమార్, ఉత్తమ్, కళబాయి కాలనీ వాసులు వెంకన్న పంతులు, చెన్నయ్య, సారా బాలరాజు, సురేష్, కావలి మల్లేష్, నీళ్ల శ్రీనివాస్, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**- చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం**

**- ఎంపీ నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే**





**చేవెళ్ల అక్టోబర్ 13(ప్రజా జ్యోతి):** బిజెపి పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. సోమవారం చేవెళ్ల మండల పరిధిలోని అల్లవాడ, చనువల్లి అనుబంధ గ్రామం ఇక్కా రెడ్డి గూడా, చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పలుగుట్ట వార్డులో ఎంపీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక బిజెపి నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధికి బిజెపి పార్టీ కృషి చేస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసి మౌలిక సదుపాయాలను కల్పిస్తుందని గుర్తు చేశారు. దేశ ప్రధాని మోడీ ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అందిస్తున్నారని గ్రామాల రూప రేఖలు మోడీ నాయకత్వంలోనే మారాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, ధార్మిక శాఖ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేశపల్లి వెంకట్ రాంరెడ్డి,కుంచం శ్రీనివాస్, ఆంజనేయులు గౌడ్, బిఎస్ఎన్ఎల్ అడ్వైజర్ కమిటీ సభ్యులు సామ మాణిక్యరెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, జై శంకర్ రెడ్డి, నర్సింలు, నాగరాజు, కరుణాకర్ గౌడ్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల సాధన సమితి 42 శాతం అమలు చేయాలి




**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** తెలంగాణ బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలోసోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సోమవారం 42 శాతం బీసీ రిజర్వేషన్లు – ఉద్యమ కార్యాచరణ అంశంపై బీసీ మేధావులు, అడ్వకేట్లు, బీసీ సంఘులు, కుల సంఘాల నేతలతో సమావేశం నిర్వహించిన అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి వారు మాట్లాడుతూకేవలం రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ తో మాత్రమే బీసీ రిజర్వేషన్లకు రక్షణ ఉంటుందని తాము మొదట్నుంచి చెబుతున్నామని వక్తలు ముక్తకంఠంతో చెప్పారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం అతి త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా రథయాత్ర చేసి ప్రజలను చైతన్యం చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీలు బీసీలను మోసం చేస్తున్నాయని వారు ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల కోసం కలిసి వచ్చే బీసీ, కుల సంఘాల నేతలతో ప్రత్యేకంగా 42 శాతం రిజర్వేషన్ సాధన సమితి ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. బీసీ రిజర్వేషన్ల కోసం అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని జస్టిస్ ఈశ్వరయ్య హెచ్చరించారు. రాజ్యాంగపరమైన రక్షణలు తీసుకోకుండా జీవోలతో రాజకీయ పార్టీలు డ్రామాలు చేస్తున్నాయని ఈశ్వరయ్య ధ్వజమెత్తరు. దేశంలోనే చాలా రాష్ట్రాలలో జీవోలతో రిజర్వేషన్లు తెచ్చే ప్రయత్నం జరిగిందని, వాటిని కోర్టులు కొట్టివేశాయని ఈ అనుభవముతోనే 9వ షెడ్యూల్లో చేర్చడం ఒకటే పరిష్కారమని, జీవోలతో ఎన్నికలు నిర్వహిస్తే వాటికి చట్టబద్ధత ఉండదని, కోర్టులు కొట్టివేస్తాయని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ టీ. చిరంజీవులు పేర్కొన్నారు. మండల్ కమిషన్ నుంచి నేటి వరకు బిజెపి బీసీ రిజర్వేషన్లకు దారుణంగా అడ్డుపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తప్పనిసరిగా స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను వర్గీకరించి,అత్యంత వెనుక బడిన కులాలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీల రిజర్వేషన్ల సాధనకై అతి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమంతో ప్రజలతో నిర్మిస్తామని నిర్మిస్తామని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ విశారద మహారాజ్ అన్నారు. ఈ సందర్భంగా బీసీల రిజర్వేషన్ల కోసం కొట్లాడే అందరితో సమన్వయంతో కలిసి పనిచేస్తామని తెలిపారు. ఇతర రాజకీయ పార్టీలతో అంట కాగుతూ బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి నాయకత్వం వహించే వారిని తాము ఎలా నమ్ముతామని తెలంగాణ బీసీ పొలిటికల్ రెంట్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్ అన్నారు. త్వరలో ఇందిరా పార్క్ దగ్గర పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడంతోపాటు, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారీగా రథయాత్ర నిర్వహించించడమే కాకుండా 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించడానికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిపిఎఫ్ నాయకులు ఐలి వెంకన్న గౌడ్, దుర్గయ్య గౌడ్, బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం వ్యవస్థాపక సభ్యులు చామకూర రాజు, కె వి గౌడ్, ఎర్రమాద వెంకన్న నేత, కిరణ్ కుమార్, అవ్వారు వేణు, చెన్న శ్రీకాంత్,అంబాల నారాయణ గౌడ్, లింగేష్ యాదవ్, బీసీ లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పొన్నం దేవరాజ్ గౌడ్, అశోక్ గౌడు,ఎర్ర సత్యనారాయణ,మేక పోతుల నరేందర్ గౌడ్,బొల్లంపల్లి ఆంజనేయులు, కీర్తి లతా, రాచాల యుగేందర్, బొమ్మ రఘురాం నేత, బైరు శేఖర్, కొండల్ గౌడ్, ఘోరా శ్యామ్, దాసు సురేష్, డాక్టర్ విజయకుమార్, అడ్వకేట్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వాముల మహాపాదయాత్ర

**- అయ్యప్ప స్వాములకు వాటర్ బాటిల్ లను అందజేసిన బిఆర్ఎస్ నేత స్వామి రాంప్రసాద్**

**- బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేసిన కేశపల్లి సంధ్య వెంకటరామ్ రెడ్డి**



**చేవెళ్ల అక్టోబర్ 13(ప్రజా జ్యోతి):** అయ్యప్ప స్వామి భక్తులు శబరిమలై అయ్యప్ప సన్నిధికి శ్రీనివాసులు గురుస్వామి ఆధ్వర్యంలో బయలుదేరారు. రెండవ రోజు సోమవారం అయ్యప్ప భక్తులు సర్దార్ నగర్ శివాలయం చేరుకోగా ఊరెళ్ళ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేత స్వామి రాంప్రసాద్ అయ్యప్ప స్వాములకు వాటర్ బాటిల్ లను ప్రధానం చేశారు. అలాగే పలుగుట్ట గ్రామానికి చెందిన దేవులపల్లి సరళ జంగారెడ్డి స్వాములకు స్టీల్ ప్లేట్లు గ్లాసులు అందజేశారు. ధార్మిక శాఖ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేశపల్లి సంధ్య వెంకట్ రామ్ రెడ్డి బిక్ష కార్యక్రమాన్ని స్వాముల కోసం ఏర్పాటు చేశారు. వారి కుటుంబ సభ్యులకు శ్రీ ధర్మశాస్త్ర హరిపుత్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అయ్యప్ప స్వాములు ఆశీర్వదించారు. అలాగే గురుస్వామి శ్రీనివాసులు మాట్లాడుతూ.. అయ్యప్ప మాలధారులు చేసే ఈ మహా పాదయాత్ర లోక కళ్యాణం కోసం చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్ స్వామి, మల్లేష్ స్వామి, వెంకటేష్ కందవాడ స్వామి, వెంకటేష్ నస్కల్ గురు స్వామి, మురళి స్వామి మహేందర్ గౌడ్ స్వామి వెంకటేశ్వర స్వామి కృష్ణస్వామి సాయికుమార్ స్వామి విష్ణు స్వామి శ్రీకాంత్ స్వామి తదితర స్వాములు పాల్గొన్నారు.

# డీసీసి అధ్యక్షుని కోసం అభిప్రాయ సేకరణ

**- పాల్గొన్న ఏఐసిసి జిల్లా ఇన్చార్జి ఎంపీసీ రాబర్ట్ బ్రూస్, టిసిసి అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్**

**- సమావేశంలో భగ్గుమన్న విభేదాలు**







**చేవెళ్ల అక్టోబర్ 13(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడు ఎంపిక కొరకు అభిప్రాయ సేకరణలో భాగంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలోని అట్లాస్ ఫంక్షన్ హాలో నియోజకవర్గ పార్టీ ఇంచార్జి పామేన భీం భరత్ ఆధ్వర్యంలో అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి అతిధులుగా ఏఐసిసి సభ్యులు జిల్లా ఇన్చార్జి ఎంపీ రాబర్ట్ బూస్, ఎమ్మెల్సి అద్దంకి దయాకర్ డిసిసి అధ్యక్షుడు చల్ల నరసింహ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పారదర్శకంగా ప్రజాస్వామ్యబద్ధ ంగా డిసిసి అధ్యక్ష ఎన్నిక జరుగుతుందని ఐదేళ్లుగా సభ్యత్వం నుండి సంస్థాగతంగా పార్టీ బలోపేతం కోసం పనిచేస్తున్న కార్యకర్తనే డిసిసి పీఠం వరిస్తుందని వారు తెలిపారు. డిసిసి ఎంపిక ప్రక్రియ ప్రతి నియోజకవర్గంలో బ్లాక్ ల వారిగా రెండు సమావేశాలు నిర్వహిస్తు న్నాము అన్నారు. మండల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధుల, మాజీ ప్రజాప్రతినిధుల, కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగల నాయకులు, రాజకీయాలకు అతీతంగా ఉన్నటువంటి స్వచ్ఛంద సంస్థల నాయకులును వివరాలు అడిగి చాలా పారదర్శకంగా డిసిసి ఎన్నిక ప్రక్రియ నిర్వహిస్తున్నామన్నారు. ఎవరి అభిప్రాయాలు వాళ్ళు తెలియజేయాలన్నారు.

**అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో రచ్చ రచ్చ**

డిసిసి అధ్యక్ష ఎన్నికకు అభిప్రాయ సేకరణ సమావేశంలో ఏర్పాటు చేసిన స్టేజీ పైకి మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ను స్టేజ్ పై ఆహ్వానించలేదు. దీనితో అయన ఈ సమావేశంలో బిసిలకు అన్యాయం చేశారు. నన్ను స్టేజీ పైకి పిలువలేదాని ఆవేదన వ్యక్తం చేసాడు. వేదికపై డమ్మీ బిసిలను కూర్చోబెట్టారని మండిపడ్డి దూషణకు దిగారు. అక్కడే ఉన్న కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ జుక్కన్నగారి శ్రీకాంత్ రెడ్డి సైతం వాదనకు దిగారు. స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య ఇంతకు ఏపార్టీ, పార్టీ సమావేశాలకు తనను ఆహ్వానించలేదని వాపోయారు. ఆనాడు నీవేం చేసావు అంటూ శ్రీనివాస్ గౌడ్ పై ధ్వజమెత్తారు. అక్కడే ఉన్న పెద్దలు ఎమ్మెల్సి అద్దంకి దయాకర్, డిసిసి అధ్యక్షుడు, స్థానిక సీనియర్ నాయకులు కలుగజేసుకుని సర్ది చెప్పారు. ఈ కార్యక్రమంలో వినయ్ రెడ్డి, విజయరెడ్డి, చింపుల సత్యనారాయణ రెడ్డి, గౌరీ సతీష్, దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, ఆగిరెడ్డి, దర్శన్, వీరేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పెంటయ్య గౌడ్, జూకన్న గారి శ్రీకాంత్ రెడ్డి, పీసరి సురేందర్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ లాక్ డోర్లు బద్దలు కొట్టి సదాశివ హెవెన్స్ లో చోరీ

**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్13(ప్రజాజ్యోతి)** ఇంటిలో ఎవరు లేని విషయాన్ని తెలుసుకొని దొంగతనానికి పాల్పడిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద అంబర్ పేట్ సదాశివ గేటెడ్ కమ్యూనిటీ విల్లా నెంబర్ 241,242 లో నివసిస్తున్న గూడూరు రాజేందర్(75) రిటైర్డ్ లెక్చరర్, అనారోగ్యం కారణంగా సుమారు రెండు నెలల క్రితం తన స్వగ్రామమైన హనుమకొండ లోని శేషానగర్ కు తన కుటుంబంతో సహా వెళ్లి అక్కడే ఉంటున్నారు. ఒక పనిమనిషి నిత్యం ఇంటిని శుభ్రం చేస్తూ తాళం వేసి వెళుతుంటుంది. ఈ క్రమంలో ఈ నెల 12న ఆదివారం రోజు )మాదిరిగా ఇంటిని శుభ్రం చేయడానికి ఉదయం 8:00 గంటలకు అక్కడికి వచ్చి చూడగా ఇంటి డోర్స్ ఓపెన్ చేసి ఉండడాన్ని గమనించి దొంగతనం జరిగినట్లుగా భావించి ఇంటి యజమానికి సమాచారం అందించింది. ఇంట్లో సుమారు కేజీన్నర వెండి వస్తువులు చోరీకి గురైనట్లు గమనించారు. ఇదే సమయంలో గూడూరు రాజేందర్ ఇంటి పక్కన విల్లా నెంబర్ 256 లో నివసిస్తున్న కృష్ణారెడ్డి ఇంట్లో కూడా చోరీకి పాల్పడ్డారు. ఇంటి యజమాని కృష్ణారెడ్డి కూడా ఇంటికి తాళం వేసి యుఎస్ఏ వెళ్లినట్లుగా తెలుస్తోంది. వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి, హయత్ నగర్ పోలీసులు, క్లూస్ టీం వారు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించడం జరిగిందన్నారు. ఈ విషయంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపారు.



# ప్రజా పోరాటాల సారధి సిపిఎంలో చేరడం హర్షనీయం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య**

**-సిపిఎంలో చేరిన పలువురు బిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు**

**-సిపిఎం బలోపేతానికి అంతా కలిసికట్టుగా పని చేయాలి**



**యాచారం, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** భవిష్యత్తులో రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలకు భవిష్యత్తు లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. ధర్మన్నగూడకు చెందిన పలువురు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం పాష నరహరి స్మారక కేంద్రంలో పగడాల యాదయ్య, మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య సమక్షంలో సిపిఎం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం యాదయ్య మాట్లాడారు. ప్రజా పోరాటాల సారధి సిపిఎం పార్టీలో చేరడం హర్షనీయమన్నారు. సిపిఎం నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికై కృషి చేస్తుందన్నారు. నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న సిపిఎంను అంతా ఆదరించాలని అన్నారు. కష్ట జీవులకు, కార్మికులకు, రైతులకు, సకల సమస్యల పరిస్కారం కోసం ఎర్ర జెండా అండగా ఉంటుందని అన్నారు. సిపిఎం పార్టీ బలోపేతం కోసం అంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారికి సిపిఎం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు జంగయ్య, చందు, మాజీ వైస్ ప్రసిడెంట్ శ్రీమన్నారాయణ, తావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో 30 మేకలు మృతి



**మొయినాబాద్, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి) :** వీధి కుక్కల దాడిలో 30 మేకలు మృత్యువాత పడిన ఘటన మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అజీజ్ నగర్ నగర్ గ్రామంలో చోటుచేసుకుంది. అజీజ్ నగర్ గ్రామానికి చెందిన గొర్రెల కాపరి బొంతల రాజు యాదవ్ తన వద్ద 30 పైగా మేకలు, గొర్రెలు ఉన్నాయి. ఆదివారం బొంతల రాజు యాదవ్ రోజువారీగా తన మేకలను మేతకు తీసుకెళ్లి సాయంత్రం తన పొలం వద్ద వాటిని బంధించి ఇంటికి వెళ్ళాడు. వీధి కుక్కలు మేకలపై ఒక్కసారిగా దాడి చేశాయి. ఈ దాడిలో 30 పైగా మేకలు మృతి చెందాయి. సోమవారం ఉదయం తన పొలం వద్దకు వెళ్లిన రాజు యాదవ్ మృతి చెందిన మేకలను చూసి లబో దిబో అంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ మృతి చెందిన మేకలను చూస్తూ మా కుటుంబం జీవనాధారమంతా వీటిపైనే ఆధారపడి ఉన్నామని ఆరోపిస్తూ ఏడవ సాగారు. దీంతో గ్రామస్తులు అక్కడికి చేరుకొని బాధితుని ఓదారుస్తూ.. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి వీధి కుక్కల నియంత్రణ పై తక్షణమే చర్యలు తీసుకొని నష్టపోయిన గొర్రెల కాపరి బొంత రాజు యాదవ్ ను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## దొంగ దొంగ అంటే నేను కాదు నేను కాదు. అన్నట్లు ఉంది బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల తీరు.

**- బీసీ రిజర్వేషన్లపై బీజేపీ, బిఆర్ఎస్, పార్టీలకు చిత్తశుద్ధి లేదు,**

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ దావూద్,**



**ధారూర్ అక్టోబర్ 13(ప్రజా జ్యోతి)** 42, శాతం బీసీ రిజర్వేషన్ ప్రక్రియలో దొంగ దొం గ అంటే నేను కాదు. నేను కాదు. అన్నట్టు, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల తిరు ఉందని ఆ రెండు పార్టీలకు బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ దావూద్ ,అన్నారు. బీసీ రిజర్వేషన్ అమలులో బురదజల్లే రాజకీయాలు చేస్తున్న బీజేపీ, బిఆర్ఎస్ పార్టీ తీరు ను ఆయన ఖండించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ దావూద్, మాట్లాడుతూ..... ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాలు ప్రజల హక్కులు సాధించుకునేందుకు కృషి చేస్తాయని ప్రపంచ దేశాలలో అతి పెద్ద రాజ్యాంగం మన భారత రాజ్యాంగం అని అన్నారు. డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా రిజర్వేషన్ లు సా ధన కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. తమిళనాడు రాష్ట్రంలో అమలు చేసుకొన్నా విధంగా మన రాష్ట్రంలో కూడా రిజర్వేషన్లు అమలు చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు స్వార్థ రాజకీయాలు మాను కోవాలని అన్నారు. అంతేగాని బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి అవగాహన లేకుండా అటు బీజేపీ, ఇటు బిఆర్ఎస్ పార్టీలు వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలకు ప్రజ లు సరైన గుణపాఠం చెప్తారని అన్నారు. దేశంలో రాజ్యాంగం అందరికీ సమానమని రాజ్యాంగ బద్ధకంగా వెళితే ఏదైనా సాధిం చవచ్చు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని అన్నారు.

## అంత్యక్రియలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**బషీరాబాద్ అక్టోబర్ 13 ప్రజాజ్యోతి** బషీరాబాద్ మండలం ఇందర్ చెడ్ గ్రామానికి చెందిన బషీరాబాద్ మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పంజుగుల నర్సిరెడ్డి (రాజు) పటేల్ మాతృమూర్తి పుష్యమ్మ అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, కుటుంబ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42శాతం రిజర్వేషన్ తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి,

**- బీజేపీ సీనియర్ నాయకులు వడ్ల వెంకటేశం చారి,**



**ధారూర్ అక్టోబర్ 13( ప్రజా జ్యోతి)** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీజేపీ నాయకులు వడ్ల వెంకటేశం చారి అన్నారు. బీసీ లలో నూతన రాజకీయ చై తన్యం వెల్లి విరుస్తుం దని కేవలం ఓటు వేసి కర్తవ్యానికి పరిమితం కాకుండా తమ 42 శాతం రిజర్వేషన్లపై పోరాటం కొనసాగుతుం దని ఆయన అన్నారు .అగ్రకు లాల ఆధిపత్యానికి లోబడి బీసీలు ప్రస్తుతం తమ శక్తిని గుర్తి ంచి రాజకీయాలలో తమ స్థానాన్ని సాధించుకునే దిశగా ముందుకు కదులుతున్నారని దశాబ్దాలుగా అగ్రకుల నాయకత్వంలో రాజకీయ పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంక ుగానే మాత్రమే చూశాయని ఎన్నికల సమయంలో కేవలం వాగ్దానాలు చేసి గెలిచిన తర్వాత బీసీలను పక్కకు పెట్టారని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో అణచి వేశారని ఆయన మండిపడ్డారు. బీసీలకు చేసిన అన్యాలను గుర్తుపెట్టుకుని ప్రస్తుతం బీసీలు ఎవరు మోసపోవడానికి సిద్ధంగా లేరని ఇకపై మోసం పోబోమని కాంగ్రెస్ ప్రభు త్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు పరిచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని పాత విధానంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిపితే ఎన్నికలను బీసీలందరూ ఐక్యమత్యంగా ఉండి బహిష్కరణకు బీసీలందరూ సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు.

# గవాయిపై దాడి.. రాజ్యాంగ స్ఫూర్తిపై దాడి చేయడమే

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్**

**విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య**

**కలెక్టరేట్ వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకుల నిరసన**

**అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి**

**దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతి**



**యాచారం, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయిపై దాడి చేసిన అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సోమవారం ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు డిమాండ్ చేశారు. గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో నాయకులు నల్ల జండాలతో దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ముందు బైఠాయించి మహాధర్నా, ఆందోళన చేపట్టారు. అనంతరం కలెక్టర్ కు వినతి అందజేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ, విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య మాదిగ ఇతరులు మాట్లాడారు. గవాయిపై దాడి చేయడం న్యాయ వ్యవస్థపై, రాజ్యాంగ స్ఫూర్తిపై దాడి చేయడమే అన్నారు. కుల, మతాల పేరుతో విద్వేషంతో దాడులకు దిగడం అనాగరిక చర్య అన్నారు. దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గవాయి దళితుడని ఉన్నత స్థానాల్లో కూర్చోవడం కొందరికి గిట్టడం లేదని ఓర్వలేని ఆదిపత్య శక్తుల ప్రభావమే దాడికి కారణమన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే మనుషులుగా గుర్తించబడ్డామని రాజ్యాంగం వల్లే గవాయి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కాబడ్డారన్నారు. దాడిని సీరియస్ గా తీసుకొని నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర సీనియర్ నాయకులు బత్తిన సుధాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ ఇతర ఇతర పలువురు నాయకులు ఆందోళనలో పాల్గొన్న వారిలో ఉన్నారు.

# ఎమ్మెల్యే దృష్టికి సమస్య - తక్షణమే చర్యలు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** మన మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఆటోనగర్ డంపింగ్ యార్డుకి వెళ్ళే రహదారికి ఇరువైపుల ప్రతిరోజు గుర్తు తెలియని వ్యక్తులు వ్యర్థ పదార్థాలు, చెత్త చెదారాలు వేస్తున్నారు అని కాలనీ వాసులు ఎల్. బి. నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సమాచారం ఇవ్వగా, వారు స్థానిక నాయకులతో కలిసి అట్టి ప్రదేశం నందు పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ఇక్కడ ఇల్లులు కాలనీలు లేని కారణంగా, వాటిని విడగొట్టి పబ్బం గడుపుకునే అవకాశం లేనందున ప్రస్తుత కార్పొరేటర్ ఈ సమస్యను పట్టించుకోవట్లేదు అని అన్నారు. గతంలో సుధీర్ రెడ్డి మరియు మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి చొరవతో ఇక్కడ ఉదయం మరియు సాయంత్రం పూట వాకింగ్ చేయడం జరిగేదని, ప్రస్తుతం ముక్కు మూసుకొని నడిచే పరిస్థితి ఉందని, సుధీర్ రెడ్డి వస్తున్నారు అని అధికారులు తూతుమంత్రంగా కొన్ని వ్యర్థాలను తీయడం జరిగింది అని అన్నారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో ఇట్టి రోడ్డు ప్రక్కన హరితహారం కార్యక్రమంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా చెట్లు నాటడం జరిగిందని, ప్రతిరోజూ చాలామంది వాకింగ్ చేయడం జరిగేదని, అలాగే ఇక్కడ రాత్రి పూట వ్యర్థ రసాయనాలు పోసే వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోడానికి సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ఇప్పుడు ఆ సీసీ కెమెరాలను సైతం దొంగతనం చేసి, రోడ్డు ప్రక్కన వ్యర్థ పదార్థాలు వేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. వెంటనే సుధీర్ రెడ్డి స్థానిక జిహెచ్ఎంసి అధికారులకు ఫోన్ చేసి ఇక్కడ ఎవరూ వ్యర్థ పదార్థాలు వేయకుండా చూడాలని, ప్రతినిత్యం పరిశీలించాలని, సీసీ కెమరాలను మళ్లీ ఏర్పాటు చేసి ఇక్కడ వ్యర్థాలు పోసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, జగదీష్ యాదవ్, యాదగిరి నేత మరియు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు

# నిల్వ చేసినపత్తిని నిప్పుపెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు





**బషీరాబాద్ అక్టోబర్ 13 ప్రజా జ్యోతి** పొలం కాడ నిల్వ చేసిన పత్తిని నిప్పు పెట్టిన గుర్తుతెలియని వ్యక్తులు కన్నీరు మున్నీరవుతున్న కౌవులు రైతు దానం కృష్ణతెలిపిన వివరాల ప్రకారంవికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం ఎక్మాయి గ్రామానికి చెందిన దానం కృష్ణఏడు ఎకరాలు కౌలుకు ఏసుకొని పొలంలో పత్తిని తీసి సంచిలో నిల్వ ఉంచడం జరిగింది , సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో సుమారు 15 కింటల పత్తి కాలి బూడిద పాలయిందని పొలం దగ్గరికి వెళ్లి చూసి చేతికొచ్చిన పంటను చూసి పత్తి రైతు కృష్ణ కన్నీరు మున్నీరు అయ్యారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు పొలానికి చేరుకొని నిప్పును ఆర్పేశారు. ఇట్టి సమాచారాన్నిదానం కృష్ణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ నుమాన్ అలీ తెలిపారు కౌలు రైతు దానం కృష్ణ మాట్లాడుతూ నా పత్తికి నిప్పు పెట్టిన గుర్తుతెలియని వ్యక్తులను వెంటనే పట్టుకొని అరెస్టు చేయాలని, భారీ వర్షాలు పడి పత్తి పంట కూడా దెబ్బతిన్నది, తీసినటువంటి 15 క్వింటల పత్తి కాలి బూడిద యింది ప్రభుత్వం నుండి నష్టపరిహారం వచ్చేటట్లు చూడాలని రైతు కృష్ణ కోరుతున్నాడు.

## ప్రజావాణికి ఆసక్తి చూపని ప్రజలు,




**ధారూర్ అక్టోబర్ 13( ప్రజా జ్యోతి)** ప్రతి సోమవారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు ఉదయం పదిగంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహిస్తున్న ప్రజలు ఎవరు ప్రజా వాణిలో ఫిర్యాదు చేయడానికి ఆసక్తి చూపడం లేదు. ఎన్ని ఫిర్యాదులు ఇచ్చిన ఏం లాభం అని అనుకున్నారో ఏమో కానీ ప్రజావాణి అంటేనే ప్రజలు ఆసక్తి చూపలేకపో తున్నారు . కొన్ని సమస్యలు ప్రజావాణిలో ఇచ్చిన సంబంధిత అధికారులకు నేరుగా ఫిర్యాదు చేసిన సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఎం లాభం లేదని ప్రజలు గ్రహించి ఫిర్యాదులు చేయడం లేదని తెలుస్తుంది. ప్రజావాణి కార్యక్రమం కు ప్రజలు ఆసక్తి చూపుతలేరని ప్రజావాణి కి వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కారం చూపాలని జిల్లా అధికారులు చెబుతున్న అవి కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని ప్రజలు అంటున్నారు.

# భయపెడుతుంది రోడ్డు...?




## – తాండూర్ నుంచి వికారాబాద్ కు నరకప్రాయం రహదారి,

## – ఆర్అండ్ బి అధికారుల నిర్లక్ష్యం,

**ధారూర్ అక్టోబర్ 13(ప్రజా జ్యోతి)**తాండూరు నుంచి వికారాబాద్ వెళ్లే రోడ్డు ప్రయాణికులను భయపెడుతుంది. తెలంగాణ ముఖ్యమంత్రి జిల్లాలో రోడ్లు ప్రజలను భయపెడుతున్నాయి.ప్రతి రోజూ వాహనానదారులను, ప్రజలను ఏదో ఒక ప్రమాదానికి గురవుతున్నారు.అధ్వాన్న రోడ్ల పరి స్థితితులపై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. తాండూర్,వికారాబాద్ నియోజకవర్గాలలో రోడ్ల దుస్తితి వల్ల జరుగుతున్న రోడ్ల ప్రమాదాలు ప్రజ లను కలవరపెడుతున్నాయి. అధికారులు,పాలకుల నిర్లక్ష్యం వల్ల ఈ పరిస్థితులు తలెత్తుతున్నాయని విమర్శి స్తున్నారు.రోడ్డు ప్రమాదాలతో ప్రాణాలు కోల్పోతే ఎవరిది బాధ్యత అంటూ మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, నేతలు రోడ్ల దుస్తితిని మెరుగు పరిచి ప్రజలు,వాహనదారుల ప్రాణాలకు భరోసా కల్పించా లని కోరుతున్నారు.ప్రాంతం అభివృద్ధి రహదారులను చూస్తే అర్థమవుతుంది.ప్రజల జీవన వ్యవస్థలో రహదారుల పాత్ర ముఖ్య భూమిక. మానవుడి గమ్యస్థానం ఏదైనా జీవనయానం ముందుకు వెళుతుంది.రోడ్డు లేకుండా ముందుకు సాగేదే లేదు ఇది జగ మెరిగిన సత్యం.అంత ప్రాధాన్యత ఉన్న,వికారాబాద్ జిల్లా నియోజకవర్గంలో రోడ్డు వికారాబాద్,కొడంగల్ తాండూర్,కేంద్రం లో అత్యంత దయనీయంగా రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారాయి. మండల కేంద్రంలో సుమారు రెండున్నర కిలో మీటర్ల సెంట్రల్ లైటింగ్ ఆర్అండ్ బీ రోడ్డు నరకప్రాయంగా మారింది. అడుగడుగునా గుంతలతో ప్రయాణికులకు చుక్కలు చూపుతూ..ప్రాణ సంకటంగా మారాయి.అధికా రుల నిర్లక్ష్యం,కాంట్రాక్టర్ల అలసత్వం రెండేళ్ల క్రితం టెండర్లు పూర్తయినా రోడ్డు పనులు 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంగా మారాయి. ఇది వికారాబాద్ జిల్లా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో మండల కేంద్రంలోని సెంట్రల్ లైటింగ్ ప్రధాన రహదారి పరిస్థితి,మండల కేంద్రం లోని రోడ్డు పనులు చేసినప్పటికీ సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేయకుండానే చేతులెత్తేశారు. ఆర్అండ్ బీ అధికారులకు, కేవైస్ కన్స్ట్రక్షన్స్ కాంట్రాక్టర్లతో పరస్పర అంగీకారాలు ఉండడంతోనే రోడ్డు పనులు చేయకున్నా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రోజుకు అధిక బరువుతో ప్రయాణించే వందలాది లారీలు,భారీ వాహనాల రాకపోకలతో రోడ్డు పూర్తిగా ధ్వంసమై లోతు గుంతలతో దర్శనమిస్తూ ప్రయాణం నరక ప్రాయంగా మారినా అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**– ఆపద సమయంలో అంతే సంగతులు,**

అత్యవసర రోడ్డు ప్రమాద సమయాల్లో గర్భిణులు, వృద్ధులు అత్యవసర వైద్య సేవల కోసం తాండూర్ నుంచి హైదరాబాద్ కి వెళ్ళాలంటే ప్రభుత్వ,ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్తుంటారు. ఆ గుంతల రోడ్డుపై ప్రయాణించి ఆసుపత్రికి చేరుకునే లోపే సరైన వైద్యం అందక జరగాల్సిన నష్టం జరుగుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాదు జీవనోపాధి కోసం తాండూర్ నుంచి వికారాబాద్ ఆటోలు నడుపుకునే యజ మానులు, డ్రైవర్లు, ద్విచక్ర వాహనాలపై కూలి పనులకు వెళ్లే కూలీలు గుంతలు పడిన రోడ్డుపై ప్రయాణం చేస్తూ తమకు వచ్చే ఆదాయం వాహనాలు రిపేర్లు చేయించుకోవడానికే సరిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలామంది రోడ్డు ప్రమాదాల బారినపడి ప్రణాలు కోల్పోయిన ఘటనలు వికారాబాద్ జిల్లా లో రోడ్లును ఇప్పటికైనా ప్రభుత్వం,ఆర్ అండ్ బీ అధికారులు వెంటనే స్పందించి మధ్యలోనే ఆగిపోయిన రోడ్డు పనులను ప్రారంభించాలని,పనులు ప్రారంభం అయ్యే లోపు అధికా రులు తాత్కాలికంగా గుంతలను పూడ్చి రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.



## ఓటు చోరీకి వ్యతిరేకంగా.కాంగ్రెస్ పార్టీ పోరాటం.సంతకాల సేకరణలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)** దేశవ్యాప్తంగా జరుగుతున్న ఓటు చోరీని అరికట్టే దిశగా కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన స్టాప్ "ఓటు చోరీ" సంతకాల సేకరణ కార్యక్రమం విస్తృత స్థాయిలో కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా నేడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 126 డివిజన్ జగద్గిరిగుట్ట బస్ట్ స్టాప్ పరిధిలో నిర్వహించిన సంతకాల సేకరణలో కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడటం, ఎన్నికల పారదర్శకతను స్థాపించటం కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. "ప్రతి ఓటు పవిత్రం ం ప్రతిస్వి ఓటరుని హక్కు రక్షించటం మన బాధ్యత" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రషీద్, భరత్ గౌడ్, పిల్లి ఆంజనేయులు, రవీందర్, శ్రీనివాస్ చరి,వేణు గౌడ్, అరుణ్ రెడ్డి, బుచ్చి రెడ్డి, సంజీవ రెడ్డి, ఆర్ కె, అఖిల్, మురళి, రాజేష్, మహిళ అధ్యక్షురాలు స్వాతి, చంద్రకళ, అనిత రెడ్డి, సునీత, లలిత మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఘనంగా మాదిగల అలయ్ బలయ్ కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 13(ప్రజా జ్యోతి)**మహా ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ముత్యపాగ నర్సింగ్ రావు ఆధ్వర్యంలో దళిత, బహుజన నాయకులు, జర్నలిస్టులు, కళాకారుల హాజరుసూరారం గ్రామంలోని విఐపి ఫంక్షన్ హాల్లో 5వ మాదిగల అలయ్ బలయ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. మహా ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ముత్యపాగ నర్సింగ్ రావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో మహా ఎంఆర్పీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ముత్యపాగ శ్రీశైలం, మీడియా ఇంచార్జ్ రాగాల ఆనంద్ నేతృత్వంలో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా దళిత, బహుజన సంఘాల నాయకులు, జర్నలిస్టులు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐక్యతకు నాంది పలికారు. వక్తలు మాట్లాడుతూ సమాజ ఐక్యతను బలోపేతం చేస్తున్నాయని, బహుజన సంకల్పానికి అద్దం పట్టుతున్నాయని అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో కూకట్పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ్, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు గూడ ఐలయ్య, దళిత సంఘాల నాయకులు విజయభాస్కర్,అమర్ బాబు,జాన్, దళిత కాలకారుడు సీనియర్ జర్నలిస్ట్ డప్పు రామస్వామి, దళిత సంఘాల నాయకులు కళాకారుడు దుడ్డు రాహుల్ , కుత్బుల్లాపూర్ దళిత సంఘాల మాజీ అధ్యక్షుడు గట్టు అశోక్, బీజేపీ కుత్బుల్లాపూర్ నాయకులు, పులి బలరామ్,వెంకట్రావు, అబ్రహం, సీనియర్ దళిత నాయకులు మేకల ఎల్లయ్యా , కుత్బుల్లాపూర్ సీనియర్ జర్నలిస్ట్ ఎల్లంపల్లి, గోపాల్ రెడ్డి, పవన్ రెడ్డి,నామ మోహన్,శ్రీకాంత్, బలరాజ్,రాజు,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం చివరగా సాంస్కృతిక ప్రదర్శనలు, గీతాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. సమానత్వం, ఐక్యత, సామాజిక న్యాయం పట్ల ప్రతిజ్ఞతో ఈ వేడుక ముగిసింది.